జాతీయస్థాయి పోటీలకు పుప్పాలపల్లి క్రీడాకారిణి

జక్రాన్‌పల్లి, అక్టోబరు 6: జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని పుప్పాలపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారిణి దేశెట్టి సన్నిత ఎంపికైంది. ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో ఆదివారం నుంచి ఈనెల 10వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో సన్నిత పాల్గొన నుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత నెల 21నుంచి 23వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలలో సన్నిత ప్రతిభ కనబరిచింది. దీంతో జాతీయ స్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. దీంతో దేశెట్టి సన్నితను పుప్పాలపల్లి గ్రామస్థులు అభినందించారు.

దసరా, బతుకమ్మకు 'డీజే'లకు అనుమతివ్వాలి

● పోలీసు కమిషనర్‌కు మానాల మోహన్‌రెడ్డి వినతి



సీపీకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, అక్టోబర్ 6: దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా డీజేల వినియోగానికి అనుమతించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, జిల్లా డీజే అసోసియేషన్ ప్రతినిధులు, హోటల్ యజమానులు, వ్యాపారులు ఆదివారం సీపీ కల్మేశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దసరా, బతుకమ్మ పండుగల రోజున పోలీసులు డీజేలకు అనుమతి ఇవ్వడం లేదని 10గంటలకే వ్యాపారాల దుకాణాలు బంద్ చేయడంతో ఇబ్బందులు పడుతున్నామని శనివారం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి విన్నవించగా.. ఆయన సీపీతో ఫోన్‌లో మాట్లాడారు. డీసీసీ అధ్యక్షుడితో పాటు డీజే నిర్వాహకులు కలుస్తారని చెప్పడంతో ఆదివారం వారు సీపీని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి సీపీ సానుకూలంగా స్పందించినట్లు మానాల మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఖుద్దూస్, జిల్లా డీజే అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సందడి



- నాలుగు ఉమ్మడి జిల్లాల్లో మొదలైన ఎన్నికల చర్చ
- ఎమ్మెల్సీ టికెట్ కోసం ఆశావహుల ప్రయత్నాలు
- మార్చి 29న పూర్తికానున్న జీవన్‌రెడ్డి పదవీకాలం
- పోటీకి సిద్ధమవుతున్న ప్రధాన పార్టీల నేతలు
- ఓటరు నమోదుపై దృష్టి పెట్టిన ఆశావహులు



ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి

నిజామాబాద్, అక్టోబర్ 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి మొదలైంది. వచ్చే మార్చి నెలలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల పదవీకాలం పూర్తికానుండటంతో ముందస్తుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎన్నికల కోసం నేతలు ప్రయత్నాలు మొదలు పెట్టారు. వివిధ రంగాలకు చెందిన నేతలు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఆశావహు లు నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో పర్యటిస్తూ తమ మద్దతుదారుల ద్వారా ఈ ఓట్లను నమోదు చేయిస్తున్నారు. వచ్చే ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో ఇప్పటి నుంచే ప్రచార కార్య క్రమాల్లో నిమగ్నమవుతున్నారు. ఓటర్లను గుర్తించడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధంగా ప్రయత్నాలను చేస్తున్నారు.

కొనసాగుతున్న ఓటరు నమోదు..

కేంద్రఎన్నికల కమిషన్ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సన్నద్ధమవు తోంది. ఓటరు నమోదు కోసం సెప్టెంబర్ 30న నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఎన్నికల్లో ఓటు వేసేందుకు నవంబరు 2021లోపు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉండాలని ఉత్తర్వులో పే ర్కొంది. ఆ ఉత్తర్వులకు అనుగుణంగా గడిచిన వారం రోజులుగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో ఓటరు నమోదు చేసుకునేందుకు అవకాశాన్ని కల్పించారు.

ఎమ్మెల్సీ పోటీకి ఆశావహుల ఏర్పాట్లు

ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనేక మంది సిద్ధమవుతున్నారు. వచ్చే ఎన్నికల్లో వివిధ పార్టీల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న నేతలు ముందస్తుగానే ఈ ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. తమకు అనుకూలంగా ఉన్న గ్రాడ్యుయేట్‌లను గుర్తించడంతో పాటు ఓటరుగా నమోదు చేయిస్తున్నారు. పార్టీ టికెట్‌పై గానీ ఒంటరిగా కానీ పోటీకి సన్నద్ధమవుతున్న వారంతా తమ ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. తాము పనిచేసే సంస్థల ఉద్యోగ సంఘాల ద్వారా కూడా ఓటరు నమోదు కార్యక్రమాలను చేపడుతున్నారు.

మార్చి 29న పూర్తికానున్న పదవీకాలం

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పదవీకాలం వచ్చే మార్చి 29న పూర్తికానుంది. ఆరేళ్ల క్రితం ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిచారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి ఆయన ఓటమిపాలయ్యారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఈ దఫా కూడా ఆయన పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆయన పోటీ నుంచి దూరంగా ఉండి నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపికైతే వేరే వారికి అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కరీంనగర్‌లో విద్యాసంస్థల యజమానిగా ఉన్న ఆల్ఫోర్ నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసేందుకు ఎక్కువగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవేళ టికెట్ రాకుంటే ఇండిపెండెంట్‌గా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రచారాన్ని మొదలు పెట్టిన ఆయన.. తన సంస్థల ప్రతినిధుల ద్వారా ఓటరు నమోదు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ కూడా కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. బీజేపీ తరపున కరీంనగర్‌కు చెందిన ఆ పార్టీ సీనియర్ నేత పి.సుగుణాకర్ రావు పోటీ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మంచిర్యాలకు చెందిన రఘునాథరాజుతో పాటు సిరిసిల్ల నుంచి పోటీ చేసిన రాణిరుద్రమ్మ కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మెదక్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన మరికొంత మంది నేతలు కూడా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ తరపున కూడా పోటీ చేసేందుకు ఎక్కువ మంది సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ పోటీ పడుతున్నారు. ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆయనతో పాటు జగిత్యాలకు చెందిన డాక్టర్ బీఎన్‌రావు ఎక్కువగా పోటీ పడుతున్నారు. రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షుడిగా గతంలో పనిచేసిన ఆయన ఈ దఫా ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయనతో పాటు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన వాల్మీకి శేఖర్‌రావు కూడా ప్రయత్నాలను చేస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేయడం ప్రైవేటు విద్యాసంస్థలతో సంబంధాలు ఉండటం వల్ల ఎక్కువ మొత్తంలో ఆయన తిరుగుతున్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఏర్పాట్లు

గ్రాడ్యుయేట్‌తో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కూడా జరగనుంది. ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆయా యూనియన్‌ల తరఫున పోటీ చేసేందుకు ఉపాధ్యాయ సంఘాల నేతలు ముందస్తుగానే సిద్ధమవుతున్నారు. ఆయా సంఘాలు నిర్ణయించిన అభ్యర్థులే వచ్చే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనుండటంతో ముందస్తుగా అన్ని జిల్లాలు తిరుగుతూ ప్రయత్నాలు చేస్తున్నారు. జనవరి లేదా ఫిబ్రవరిలో కాని కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఆ సమయంలోనే ప్రధాన పార్టీల నేతలు పోటీ చేసే అభ్యర్థులను నిర్ణయిస్తారు. వారిని ప్రకటిస్తారు. ఆలోపు ఓటర్లుగా గ్రాడ్యు యేట్‌లను నమోదు చేయించడంతో పాటు ముందస్తుగా నియోజకవర్గం పరిధిలో తిరిగి వస్తే తమకు లాభం ఉంటుందని భావించిన ఆశావహులు ఈ ఓటరు నమోదు కార్యక్రమా న్ని చేపడుతున్నారు. కొంత మంది మాత్రం పార్టీలు టికెట్ ఇవ్వకున్నా.. స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రాజరెడ్డి

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- రెండేళ్ల పాటు కొనసాగనున్న చైర్మన్ పదవీ కాలం



అంతిరెడ్డి రాజరెడ్డి

నిజామాబాద్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వం నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తోంది. పార్టీలో పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నేతలకు ఈ పదవులను కట్టబెడుతోంది. జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియామకాన్ని చేపట్టింది. సంస్థ చైర్మన్‌గా అంతిరెడ్డి రాజరెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఆయనతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన చైర్మన్లను నియమించారు. పార్టీ సీనియర్ నేతలకే ఈ పదవులను కట్టబెట్టారు. జిల్లాలో కీలకంగా పనిచేసిన పార్టీ నేతలకు ఇప్పటికే రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లతో పాటు జిల్లాలోని కీలక శాఖలకు చైర్మన్లుగా అవకాశం కల్పించారు.

రెండేళ్ల పాటు పదవిలో..

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అంతిరెడ్డి రాజరెడ్డిని ప్రభుత్వం నియమించింది. రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారని ఉత్తర్వులో పేర్కొంది. నిజామాబాద్ నగరానికి చెందిన ఆయన కాంగ్రెస్‌లో చాలా ఏళ్ల నుంచి పనిచేస్తున్నారు. గతంలో నిజామాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా కూడా ఆయన పనిచేశారు. పదేళ్ల పాటు నగరంలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు వివిధ పదవులను నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వం ఈ పదవిని భర్తీ చేసింది.

పార్టీ సీనియర్లను వరిస్తున్న పదవులు

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో కీలకంగా పనిచేసిన జిల్లాలోని సీనియర్ పార్టీ నేతలను నామినేటెడ్ పదవులు వరిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే జిల్లాకు చెందిన సీనియర్ నేత ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఎమ్మెల్సీగా ఎమ్మెల్యే కోటాలో అవకాశాన్ని కల్పించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న ఆయనను ఎమ్మెల్సీగా నియామకం చేశారు. ఆ తర్వాత పార్టీ అధ్యక్షత పదవిని ఆయన చేపట్టారు. నిజామాబాద్ అర్బన్‌లో పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన మాజీ మంత్రి షబ్బీర్ అలీకి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా అవకాశాన్ని కల్పించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డిని రాష్ట్ర సహకార సంఘాల లిమిటెడ్ చైర్మన్‌గా నియమించారు. జిల్లాకు చెందిన తాహెర్‌బిన్ హందాన్‌ను రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా నియమించారు. కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డిని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియామకం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్‌కు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియామకం చేశారు. జిల్లా నుంచి నాలుగు రాష్ట్రస్థాయి కార్పొరేషన్లలో అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మిగతా నేతలకు జిల్లా నామినేటెడ్ పదవుల్లో అవకాశాన్ని కల్పిస్తున్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి చెందిన ముప్ప గంగారెడ్డిని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించారు. ఆయన సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జిల్లాలో కీలకమైన గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రస్తుతం అంతిరెడ్డి రాజరెడ్డికి అవకాశాన్ని కల్పించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణుకు నుడా చైర్మన్‌గా ఖరారు చేశారు. ఒకటి రెండు రోజుల్లోనే ఆయన నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఆయనతో పాటు ఖమ్మం పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్‌ను కూడా కలిపి ఒకేసారి నియామకాన్ని చేపట్టనున్నట్లు సమాచారం

ఆశావహుల ఎదురుచూపులు

జిల్లాలోని మరికొంత మంది కీలకనేతలు రాష్ట్రస్థాయి పోస్టులపై దృష్టిపెట్టి పనిచేస్తున్నారు. పార్టీలో దీర్ఘకాలికంగా ఉండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న గడుగు గంగాధర్ కార్పొరేషన్ పదవి కోసం వేచి చూస్తున్నారు. గత ఎన్నికల సమయంలో జుక్కల్ నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేశారు. అధిష్ఠానం సూచన మేరకు పోటీ నుంచి తప్పుకున్నారు. గతంలో జిల్లా అధ్యక్షుడిగా దీర్ఘకాలికంగా పనిచేసిన ఆయన ప్రస్తుతం కీలకమై న పదవి కోసం చూస్తున్నారు. ఆయనతో పాటు జిల్లాకు చెందిన నగేష్‌రెడ్డి, శేఖర్‌గౌడ్‌లు కూడా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవుల కోసం వేచి చూస్తున్నారు.

నేటి నుంచి చెరువుల్లో చేపపిల్లల విడుదల

● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు


నిజామాబాద్ అర్బన్, అక్టోబర్ 6: మత్స్యకార కుటుంబాలకు చేయూతనందించేందుకు వంద శాతం సబ్సిడీపై జిల్లాలోని ఆయా చెరువులల్లో సోమవారం నుంచి చేపపిల్లలను విడుదల చేయనున్నామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. జిల్లాలోని 396 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలోని సుమారు 24వేల మంది మత్స్యకార్మికులకు లబ్ధిచేకూరేలా ప్రస్తుతం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 2.27 కోట్ల చేపపిల్లలను చెరువుల్లో వదలడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. వీటిని 35 నుంచి 40 ఎంఎం సైజులో గల చేపపిల్లలు 135లక్షలు, 80 నుంచి 100 ఎంఎం సైజు కలిగిన 91లక్షల చేపపిల్లలను మత్స్య అభివృద్ధి పథకం కింద విడుదల చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెరువులలో చేపపిల్లలను వదిలే సమయంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు వాటి నాణ్యతను సక్రమంగా చూసుకోవాలని ఆయా చెరువులకు మంజూరు చేయబడిన మేరకు పూర్తిస్థాయిలో చేపపిల్లలను వదులుతున్నారా లేదా అని జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. చేపపిల్లల సైజును స్కేల్‌పై కొలిచి నిర్ధారించుకోవాలని చేపపిల్లలు చెలాకీగా ఉన్నాయో లేదో గమనించాలన్నారు. చేపపిల్లలను వదిలే సమయంలో ఆయా సం ఘాల సభ్యులు జాగ్రత్తగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. సైజులో, రకాలలో, నిష్పత్తిలో ఏమైనా తేడాలు ఉన్నట్లయితే జిల్లా మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు.



"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,11.30,1.10,1.30, 4.20,5.15,7.30,10.20, 10.40 4DX: 2.20,8.10	ఎం.పి మాల్ - కాచిగూడ 10.45,11.45,2.20,5.55,6.55,9.30	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.30,1.00,4.10,7.00,7.40,11.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.05,10.20,12.25,12.50,3.50, 4.10,6.50,7.10,10.30,10.40	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.45,11.15,12.15,2.20,2.50,3.50, 5.55,6.25,7.25,9.30,10.00,11.00	సినిమాస్ - బాలానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,11.15,2.50,6.25,7.25,10.00,11.00	నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.15,12.05,2.50,3.40,6.25,7.15,10.00,10.50	సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,10.05,12.35,1.00,1.40, 3.30,4.10,7.05,7.25,7.45,10.40, 11.00,11.20 4DX: 9.50,7.10	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.55,11.45,2.20,3.20,5.55,6.55,9.30,10.30	సినీటౌన్ - మియాపూర్ 10.00,12.00,3.30,7.00,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 9.35,12.15,3.50,7.25,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.30,12.45,1.15,4.10,7.35,11.00,11.20	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,12.30,2.30,6.00,9.30,10.30
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.30,10.20,1.05,4.25,4.45, 7.10,7.25,10.40,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,9.30,12.55,4.20,7.45,10.35,11.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.20,12.45,4.10,7.35,11.00
గలేరియా - పంజాగుట్ట 9.45,10.15,12.45,1.20,4.10, 4.55,7.10,7.35,10.45,11.10	మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,12.45,4.10,7.35,11.00	మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.30,12.15,3.30,6.45,10.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 9.25,12.40,1.00,4.15,7.05,10.40,11.00	సుధా - శాలిబండ 9.50,1.05,4.30,7.55,11.20	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 8.00,9.00,11.00,12.00,3.30,6.45,10.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.35,1.10,2.25,3.25,4.30,7.00, 7.25,11.00 4DX: 9.40,10.00	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,10.00,12.45,1.15, 4.50,7.35,7.55,11.00,11.20	స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,1.00,4.30,7.00,10.30
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.10,12.45,7.15,7.25,4.35,10.40,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 9.45,12.30,3.45,7.10,7.25,10.40	టివోలి - సికింద్రాబాద్ 9.00,12.20,3.50,7.20,10.50
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.05,1.25,4.30,7.00,7.30,10.45	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,4.00,7.25,9.20,10.50
అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,12.15,1.40,3.50, 4.20,7.45,10.35,11.20	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,1.25,4.25,7.10,10.35	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,11.00	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.05,1.25,4.00,4.30,7.30,10.45	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.15,6.15,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,11.55,2.50,3.30,6.25,7.05,10.00,10.40	ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.00,4.15,7.30,10.30	లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.30
	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.00,4.15,7.30,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,11.00,12.00,1.00,3.30,4.30, 6.00,7.00,8.00,9.30,10.30,11.00
	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.05,1.25,4.30,7.30,10.45	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.05,1.15,1.25,4.30,7.30,10.45
		అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 9.00,10.10,10.15,12.30,1.35,4.10, 4.25,7.10,7.30,7.45,10.35,10.55,11.15

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,6.00,9.15	సెన్సేషన్ సప్తగిరి - భైరతాబాద్ 11.00,2.30,6.00,9.30	శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,11.30,2.15,6.00,9.45	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30	జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.20,3.00,6.40,10.20
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.15,9.45	శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	మెట్రో 70 ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.15,9.45	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిపూజా 70 - సూరారం 11.15,2.45,6.00,9.15
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.15,6.00,9.15	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ 11.00,2.30,6.00,9.30	వర్తకి 70 ఎ/సి - అల్వాల్ 10.45,2.30,6.15,10.00	పుష్ప 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.45,6.30,10.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.15	శ్రీ కృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,11.05,2.45,2.50, 6.30,6.35,10.10,10.15	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 10.45,2.15,5.45,9.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.30,6.00,9.30	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.15,2.15,6.15,9.15
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 10.45,2.00,5.45,9.15	BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 10.45,2.15,6.00,9.45
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.20,6.00,9.20	రాఘవేంద్ర 70 - బీబీనగర్ 11.30,2.30,6.30,9.30
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.30	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.30,6.00,9.30	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
	విమల్ 70 ఎ/సి - బాలానగర్ 11.20,3.00,6.40,10.20	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30

హిందీ వర్షన్

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 6.30,10.15	ఎం.పి మాల్ - కాచిగూడ 3.20,10.30
రామకృష్ణ 70 - ఆబిడ్స్ 11.15,2.30,6.00,9.15	సినీపోలీస్ మంత్రామాల్ - అత్తాపూర్ 9.45,1.00,4.25,7.50,11.15
సెన్సేషన్ సప్తగిరి 70 - భైరతాబాద్ 3.00pm	సుధా - శాలిబండ 9.45,1.00,4.25,7.50,11.15
సాయిరాజా - ముషీరాబాద్ 11.00,2.30,6.00,9.30	మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
పివిఆర్ - ముసారాంబాగ్ 4.20pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 4.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,6.10	

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY


విజయవంతమైన 2వ వారం



వరంగల్	శివరామకృష్ణ - వేములవాడ	శ్రీనివాస - చౌటుప్పల్
రాధిక ఎ/సి - వరంగల్	VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్	అచ్చిరెడ్డి 70 - హాలియా
జెమిని కాంప్లెక్స్ - వరంగల్	శ్రీనివాస - చొప్పదండి	వెంకటేశ్వర - తిరుమలగిరి
ఎస్‌2 ఎ/సి - వరంగల్	రాజశ్రీ సినిమా - రాయకల్	సుజన 70 - చిట్యాల
అమృత 70 - హన్మకొండ	**నిజామాబాద్**	వెంకటేశ్వర - వలిగొండ
శ్రీదేవి - హన్మకొండ	లలిత మహల్ - నిజామాబాద్	లక్ష్మి - యాదగిరిగుట్ట
సూర్య క.మం. - మహబూబాబాద్	గీత - నిజామాబాద్	లక్ష్మి 70ఎంఎం - మాల్
దేవి 70 - జనగాం	వేణు - నిజామాబాద్	వెంకటరమణ - నేరేడుచర్ల
భవాని 70 - కాజీపేట్	సినిమాస్ - ఆర్మూర్	MRR సాయిరాం - పోచంపల్లి
జయశ్రీ - నర్సంపేట్	వి.శాంతి - కామారెడ్డి	సత్యనారాయణ - చండూర్
ఊర్వశి - భూపాలపల్లి	వెంకటేశ్వర - బోధన్	పద్మావతి పి.పా - దామరచర్ల
రామకృష్ణ - తొర్రూర్	మహేశ్వరి - బాన్సువాడ	తారా సినిమా - మోత్కూర్
లక్ష్మి ఎ/సి - మరిపెడ	బృందావన్ - ఆర్మూర్	**ఆదిలాబాద్**
తిరుమల ఎ/సి - ములుగు	పరమేశ్వర - బిచుకుంద	నటరాజ్ - ఆదిలాబాద్
విజికె మూవీమ్యాక్స్ - చేర్యాల	సుదర్శన్ - భీంగల్	జెమిని - మంచిర్యాల
సూర్య క.మం. - నెక్కొండ	వెంకటేశ్వర - పిట్లం	శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల 70 - పాలకుర్తి	లక్ష్మి 70 - ఎల్లారెడ్డి	తిరుమల - నిర్మల్
నారాయణ 70 - హసన్‌పర్తి	వెంకటేశ్వర - దర్పల్లి	బాలాజీ - బెల్లంపల్లి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్	కృష్ణ టాకీస్ - నందిపేట	మహావంది - లక్సెట్టిపేట
మోహన్ ఎ/సి - కె.సముద్రం	రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట	రాఘవేంద్ర - జన్నారం
జయ డీలక్స్ - పరకాల	**మహబూబ్‌నగర్**	శ్రీనివాస్ - చెన్నూర్
భారతీయ - వర్ధన్నపేట	తిరుమల - మహబూబ్‌నగర్	పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్
వెంకటేశ్వర - ఏటూరినగరం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	**మెదక్**
ఖమ్మం	రామకృష్ణ - షాద్‌నగర్	సినీమ్యాక్స్ 70 - మెదక్
శ్రీతిరుమల - ఖమ్మం	శ్రీనివాస 70 - వనపర్తి	బాలాజీ - సిద్దిపేట
పూర్ణ - కొత్తగూడెం	మల్టీప్లెక్స్ - గద్వాల్	సితార 70 - సంగారెడ్డి
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మనోహర్ - నారాయణపేట్	మహేశ్వరి - సదాశివపేట్
సాయిబాలాజీ - సత్తుపల్లి	శ్రీనివాస 70 - జడ్చర్ల	మహేశ్వరి - జహీరాబాద్
వెంకటేశ్వర - పాల్వంచ	శ్రీసాయిరాం - అచ్చంపేట్	సంతోష్ ఎ/సి - గజ్వేల్
సత్యభాస్కర్ - మణుగూరు	రవి 70 - నాగర్‌కర్నూలు	సాయి డీలక్స్ - నర్సాపూర్
కళాంజలి - ఇల్లందు	పరమేశ్వరి - కొత్తకోట	వెంకటేశ్వర - నారాయణఖేడ్
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర	పార్థసారథి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట	శివసాయి ఎ/సి - విజా	శ్రీనివాస ఎ/సి - దుబ్బాక
రఘు పి.పా - చెర్ల	వెంకటరామ - మక్తల్	**రంగారెడ్డి**
వాసవి 70 - వైరా	వెంకటేశ్వర - పెబ్బేరు	తిరుమల - తాండూరు
బాలాజీ - దమ్మపేట్	వెంకటేశ్వర - కొల్లాపూర్	సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీదుర్గ 70 - బోనకల్	రాఘవేంద్ర - దేవరకద్ర	శ్రీ భవాని - పరిగి
వెంకటరమణ - తల్లాడ	వెంకటేశ్వర - ఆమనగల్	వెంకటేశ్వర - చేవెళ్ల
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు	శ్రీనివాస - కడ్తాల్	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
సాయిబాలాజీ - నేలకొండపల్లి	వనయాంబ - ముక్తిపాడ్	**రాయచూర్**
కరీంనగర్	**నల్గొండ**	పద్మనాభ - రాయచూర్
మమత - కరీంనగర్	నటరాజ్ - నల్గొండ	మీరజ్ సినిమాస్ - రాయచూర్
ప్రతిమ - కరీంనగర్	రాఘవ - మిర్యాలగూడ	చంద్రహాస్ - గంగావతి
శ్రీనివాస - కరీంనగర్	విట్రోప్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ	కూడలి సంగమేశ్వర - సింధనూర్
శ్రీనివాస - గోదావరిఖని	శ్రీనివాస - కోదాడ	శివే 70 ఎ/సి - కొప్పల్
బాలాజీ - జగిత్యాల	GHR కాంప్లెక్స్ - కోదాడ	లక్ష్మి 70ఎంఎం - కర్టగి
విమల్ ఎ/సి - సిరిసిల్ల	విష్ణురాం సినిమాస్ - కోదాడ	లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
సంగీత ఎ/సి - పెద్దపల్లి	సత్య ఎ/సి - సూర్యాపేట	భరత్ ఎ/సి - దేవదుర్గ
లక్ష్మి ఎ/సి - కోరుట్ల	తిరుమల - సూర్యాపేట	విజయ్ ఎ/సి - మస్కి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్	వసుంధర - భువనగిరి	మారుతి ఎ/సి - కుష్టిగి
SR శ్రీనివాస - మంథని	వెంకటేశ్వర - నకిరేకల్	అపర్ణ 70 - మాన్వి
లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి	సాయిబాబా - హుజూర్‌నగర్	ఎంపైర్ థియేటర్ - లింగ్‌సూర్
అన్నపూర్ణ - హుజూరాబాద్	మనోజ్ - దేవరకొండ	
అన్నపూర్ణ 70 - జమ్మికుంట		

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున - కూకట్‌పల్లి (ఒక రోజు మాత్రమే)	అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్	SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
తారకరామ ఎ/సి - కాచిగూడ	మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ రాధిక - కాప్రా
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
గలేరియా - పంజాగుట్ట	సినిమాస్ - బాలానగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినీటౌన్ - మియాపూర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
అట్రియమ్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట	

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
రామకృష్ణ 35 ఎ/సి - ఆబిడ్స్	శ్రీసాయిపూజా 70 - సూరారం
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్
సంపూర్ణ 70 - వనస్థలిపురం	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల	లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్

GLOBAL CINEMAS RELEASE

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ/మల్లిఖార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి	మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ రాధిక - కాప్రా
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
గలేరియా - పంజాగుట్ట	సినిమాస్ - బాలానగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినీటౌన్ - మియాపూర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
అట్రియమ్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్‌2 నోమ - మల్లాపూర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట	మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయదశమి శుభాకాంక్షలతో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినిమాస్ - బాలానగర్
గలేరియా - పంజాగుట్ట	సినిమాస్ - చందానగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	సినీటౌన్ - మియాపూర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
అట్రియమ్ - గచ్చిబౌలి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	స్కైమాల్ - సనత్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	టివోలి - సికింద్రాబాద్
ఎం.పి మాల్ - కాచిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	షా షహెన్‌షా - చింతల్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో
ఏషియన్ సత్యం - అమీర్‌పేట	
సినీ ప్లానెట్ - కొంపల్లి	

SUPER HIT నేడే చూడండి



PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	ఫోరం మాల్ - కూకట్‌పల్లి	గలేరియా - పంజాగుట్ట	జిఎస్ఎమ్ - మదీనగూడ

ఎస్‌2 - వరంగల్	తేజమహల్ - నిజామాబాద్	రంజీత్ ఎ/సి - కారెపల్లి	వెంకటరామ - తల్లాడ	వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
శ్రీదేవి - హన్మకొండ	GHR కాంప్లెక్స్ - కోదాడ	లక్ష్మీశ్రీనివాస - మంగపేట	శ్రీరామ ఎ/సి - వనపర్తి	తిరుమల ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస - కరీంనగర్	సినిమాస్ - ఆర్మూర్	లక్ష్మి ఎ/సి - దోర్నకల్	భువనేశ్వరి ఎ/సి - విజా	రామకృష్ణ 70
గీతా - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్	శివం ఎ/సి - సారపాక	శ్రీనివాస - నర్సాపూర్	- నాగర్‌కర్నూల్

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

11.00,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30		మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00	సెన్సేషన్ సప్తగిరి 70 - భైరతాబాద్ 3.00pm	పుష్ప 70ఎంఎం - కాటేదాన్ 2.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,4.25,10.45	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,1.20,4.25,7.40,10.40
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 9.50,1.00,4.20,7.45,10.45	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.25,4.30,7.35,10.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20pm	సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.40,4.35,7.45,10.55
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.15,7.50,11.10	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.25
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.20pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.40,7.30,10.45
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25,11.10	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.20,4.25,7.35
గలేరియా - పంజాగుట్ట 4.30,11.05	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.40pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30pm	సినిమాస్ - బాలానగర్ 4.00pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 1.10,11.10	సినిమాస్ - చందానగర్ 4.00pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 1.00,11.10	సినీటౌన్ - మియాపూర్ 4.30pm
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 1.35pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.00pm
అట్రియమ్ - గచ్చిబౌలి 7.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,7.15
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.40pm	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.30,10.45
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 7.30pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,1.30,8.00,10.55
ఎం.పి మాల్ - కాచిగూడ 7.15pm	స్కైమాల్ - సనత్‌నగర్ 1.00,7.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,7.30	టివోలి - సికింద్రాబాద్ 1.50,7.45
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00,7.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50,7.45
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.00,7.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.10,11.15	షా షహెన్‌షా - చింతల్ 2.45pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.50,11.10	లక్ష్మీకళ - మూసాపేట్ 2.45,6.15,9.40
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.25,11.15	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.10,12.40,4.10,7.45,11.15
సుధా - శాలిబండ 10.20pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.40
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.05,11.20	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.20,10.45
సత్యం - అమీర్‌పేట 10.05,1.05,7.35,10.45	

GLOBAL CINEMAS RELEASE

ఆస్తి కోసం మామను చంపిన అల్లుడు

● సహకరించిన అత్త
● బోధన్‌లో ఘటన

బోధన్‌రూరల్, అక్టోబరు 6: ఆస్తి కోసం అత్తతో కలిసి మామను హత్య చేశాడు ఓ అల్లుడు. బోధన్ పట్టణంలోని కుర్మగల్లీలో ఆదివారం తెల్లవారుజామున గొర్రెల కొట్టంలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. క్యామొల్ల శంకర్ (45)ను అతడి భార్య చిన్నమ్మ, అల్లుడు రవి ఆస్తికోసం పథకం ప్రకారం హత్యచేశారు. అనంతరం సాధారణ మృతిగా చిత్రీకరించారు. బంధువులందరికీ ఊపిరాడక మృతిచెందాడని నమ్మించే ప్రయత్నం చేశారు. దీంతో కులస్థులు అతని శరీరంపై ఉన్న గాయాలను చూసి అనుమానంతో పోలీసులకు సమాచారం అందించగా వారు అత్త, అల్లుడిని అదుపులోకి తీసుకుని విచారించారు. చివరకు తామే హత్యకు పాల్పడ్డామని నేరం ఒప్పుకున్నారని సీఐ వెంకట్ నారాయణ తెలిపారు. ప్రస్తుతం వారు పోలీసుల అదుపులో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వెంకట్ నారాయణ మాట్లాడుతూ.. చెక్కి



ఇన్‌సెట్‌లో మృతుడు శంకర్ ఫైల్
ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

క్యాంపు ప్రాంతానికి చెందిన కుర్మరవి అనే వ్యక్తి ఐదు సంవత్సరాల క్రితం శంకర్ పెద్దకూతురును పెళ్లిచేసుకుని ఇల్లరికం వచ్చాడు. బోధన్‌లోనే అత్తమామలతో కలిసి ఉంటున్నాడు. మామకు ఉన్న గొర్రెల మంద, కొట్టం, ఇటీవల కొన్న ప్లాట్లపై అల్లుడి కన్నుపడింది. మామను చంపేస్తే ఆస్తి మొత్తం తనదైపోతుందని పథకం పన్నాడు. అత్తను సైతం సహకరించాలని కోరాడు. ఇటీవల అత్త, మామలకు కుటుంబపరంగా చిన్నపాటి గొడవలు జరుగుతుండగా, దీనిని ఆసరాగా చేసుకున్న అల్లుడు రవి హత్య పథకాన్ని రూపొందించాడు. ప్రతిరోజు కొట్టం బయట మంచంపై పడుకునే శంకర్‌ను ఆదివారం తెల్లవారుజామున కొట్టం లోపలి భాగంలోకి తీసుకువెళ్లి పడుకోబెట్టారు. పథకం ప్రకారం అత్త గట్టిగా కాళ్లు పట్టుకోగా అల్లుడు మర్మాంగాలు, చాతిపై గుద్దడంతో అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. ఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించామన్నారు. అక్కడ ప్రత్యేక వైద్య నిపుణులతో పోస్టుమార్టం నిర్వహిస్తున్నామన్నారు. అన్ని కోణాల్లో విచారణ చేపట్టి త్వరలోనే పూర్తివివరాలు వెల్లడిస్తామన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఏడు నెలల బాలుడి అమ్మకం

● ఐదుగురిపై కేసు నమోదు

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు 6: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ఏడునెలల బాలుడి అమ్మకంపై పోలీస్‌స్టేషన్‌లో ఐదుగురిపై కేసు నమోదైంది. వివరాలు ఇలా ఉన్నాయి. నందిపేట మండలం సిద్ధాపూర్ గ్రామానికి చెందిన అంగెటి లక్ష్మీ పోశెట్టి దంపతులు గత ఏడాది నుంచి పెర్కిట్‌లో కూలినాలి చేసుకుంటూ నివాసముంటున్నారు. ఆర్థిక ఇబ్బందులతో వారం క్రితం ఏడు నెలల బాలుడిని పెర్కిట్‌కు చెందిన మహమ్మద్‌గౌస్ ద్వారా పట్టణంలోని శాస్త్రీనగర్‌కు చెందిన హబీబ్‌ఖాన్‌లకు రూ.30 వేలకు విక్రయించారు. దీంతో తన దగ్గరి బంధువైన నిర్మల్‌కు చెందిన రషీద, మహమ్మద్ దంపతులకు సంతానం లేకపోవడంతో బాలుడిని అప్పగించారు. కాగా బాలుడి తండ్రి పోశెట్టి తాగిన మైకంలో 100కు ఫోన్ చేసి తన బాబుని తనకు ఇప్పించాలని ఫిర్యాదు చేశారు. దీంతో నందిపేట్, ఆర్మూర్ పోలీసులు పెర్కిట్‌కు చేరుకొని పోశెట్టిని విచారించగా జరిగిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. బాలుడి విక్రయంపై తల్లిదండ్రులతో పాటు మరో ముగ్గురిపై స్థానిక ఎస్సై గంగాధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. బాలుడిని ఐసీడీఎస్ ద్వారా చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్‌కు అప్పగించారు.

చేపల వేటకు వెళ్లి ఒకరి మృతి

డొంకేశ్వర్ అక్టోబరు 6: చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతిచెందిన సంఘటన డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం గ్రామానికి చెందిన తోకల గంగాధర్(52) గ్రామానికి సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌లో చేపలు పట్టడానికి వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో నీటిలో మునిగి చని పోయాడు. విషయం తెలిసిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

వక్ఫ్‌బోర్డు ఆస్తులు పరిరక్షిస్తాం

● మోదీ తెచ్చిన బిల్లును వ్యతిరేకిస్తాం ● హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్

ఖిల్లా, అక్టోబరు 6: వక్ఫ్ బోర్డు ఆస్తులను కబ్జా చేసిన వారికి ధారాదత్తం చేయడానికి నరేంద్ర మోదీ వక్ఫ్‌బోర్డు ఆస్తులపై పార్లమెంట్‌లో బిల్లు పెట్టారని ఎమ్ఐఎమ్ అధినేత,హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితులపై మైనార్టీలకు అవగాహన కల్పించేందుకు ఆదివారం నగరంలోని ఖిల్లా రోడ్డులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ కేవలం ముస్లింల ఆస్తులపైనే దృష్టిపెట్టారని, వాటిని కబ్జా చేసి ఉన్న వారినే యజమానులుగా చేయడానికి పార్లమెంట్‌లో బిల్లు పెట్టారని విమర్శించారు. బిల్లు రద్దు చేసేవరకూ దేశవ్యాప్తంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీకి కేవలం ముస్లింల వక్ఫ్ బోర్డు ఆస్తులేకనిపిస్తున్నాయని, దేవాదాయ శాఖ భూములపై మాట్లాడడం లేదని చెప్పారు. పార్టీ జిల్లాఅధ్యక్షుడిగా టీఆర్ఎస్ నుంచి ఎమ్ఐఎమ్‌లో చేరిన ఫయాజ్‌ను ప్రకటించారు. కార్యక్రమంలో ఎమ్ఐఎమ్ నాయకులు పాల్గొన్నారు.

శిశువు మృతితో బంధువుల ఆందోళన

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు 6: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిరికొండ మండలం రూప్లతండాకు చెందిన బానవత్ మంజుల గర్భస్థ శిశువు మృతిచెందడంతో బంధువులు ఆందోళనకు దిగారు. మూడురోజుల క్రితం రెండో కాన్పు నిమిత్తం ఏరియా ఆసుపత్రికి రాగా తొమ్మిది నెలలు నిండాయని, ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌లో స్కానింగ్ రిపోర్టును ప్రభుత్వ వైద్యురాలికి చూయించారు. దీంతో శిశువు గుండె చప్పుడు తక్కువగా ఉందని వైద్యురాలు తెలిపినట్టు బాధితులు తెలిపారు. కాగా శనివారం అనారోగ్యంగా ఉండడంతో భీమ్‌గల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చూయించగా శిశువు మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. దీంతో బంధువులు వైద్యురాలిని నిలదీయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆసుపత్రి సిబ్బంది వారిని సముదాయించారు. బాధితురాలు జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తుంది.

జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

వర్ని, అక్టోబరు 6: మండలంలోని జాకోర గ్రామంలో మనిగుండ్ల సాయిలు (41) ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు నాలుగైదు ఏళ్లుగా పక్షవాతం, నరాల బలహీనత వల్ల విపరీతంగా బాధపడుతూ ఇంటి వారికి భారంగా మారానన్న ఆందోళనతో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చెరువులో దూకి మహిళ...

ధర్పల్లి, అక్టోబర్ 6 : మండలంలోని ఒన్నాజీపేట్ గ్రామానికి చెందిన బండి నర్సవ్వ (40) చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రామకృష్ణ ఆదివారం తెలిపారు. నర్సవ్వ కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురికావడంతో మానసికంగా కుంగిపోయి మతిస్థిమితం కోల్పోయిందని ఎస్సై పేర్కొన్నారు. నర్సవ్వ మృతదేహాన్ని ఆదివారం కనుగొన్నట్లు తెలిపారు. మృతురాలి సోదరుడు చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఉపాధ్యాయుల చేతుల్లో విద్యార్థుల భవిష్యత్తు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్, అక్టోబరు 6: బావితరాలకు ఉపయోగపడే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని లయన్స్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు బసవేశ్వర్ రావు, పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ లక్ష్మి అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి ప్రాంగణంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలల యజమానులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. జ్యోతిప్రజ్వలన అనంతరం వారు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఏనలేనిదని, ఇలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకట నారాయణ, ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొడాలి కిషోర్, ట్రస్మా జిల్లా కోశాధికారి దిగంబర్, అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మిద్దెల రాజు, కోశాధికారి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వన్నెల్(బీ)లో సినీయాక్టర్ నవీన్‌చంద్ర సందడి

ముప్కాల్, అక్టోబరు6: బాల్కొండ మండలంలోని వన్నెల్(బీ)లో శివాజీ యూత్ ప్రతిష్ఠించిన దుర్గామాతను సినీయాక్టర్ నవీన్ చంద్ర ఆదివారం దర్శించుకున్నారు. బాల్కొండ సొసైటీ మాజీ చైర్మన్ తూర్పు రమేష్‌రెడ్డి ఇంటికి వచ్చిన ఆయన కుటుంబ సభ్యులతో కలిసి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న నటుడు నవీన్‌చంద్ర

ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలి

● రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

కోటగిరి, అక్టోబరు 6 : మండల కేంద్రంలో అయ్యప్ప, సాయిబాబా ఆలయాల నిర్మాణం గ్రామానికే తలమానికమని రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కోటగిరి అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం ఆలయ యంత్ర, విగ్రహ, ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించడంతో పాటు యాగశాల భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయ్యప్ప, సాయిబాబాల ఆలయాల నిర్మాణం గ్రామస్థులు, దాతల సహకారంతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించడం అభినందనీయమన్నారు. వచ్చే నెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు వేద పండితుల సమక్షంలో అయ్యప్ప, సాయిబాబా ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపన కొనసాగుతుందని పేర్కొన్నారు. భక్తిభావాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేశానని పేర్కొన్నారు. సుమారు 150కోట్ల వ్యయంతో ఆలయాల పునర్ నిర్మాణం చేపట్టినట్లు గుర్తు చేశారు. యువత భక్తిభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, ఆలయ ట్రస్టు సభ్యులు పోల విఠల్ సెట్, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, విండో అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, పలువురు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఆది హిందువులు దళితులే

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

పెద్దబజార్, అక్టోబర్ 6: ఈ దేశానికి మూల పురుషులు ఆది హిందువులు దళితులే అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని బిజెపి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ అధ్యక్షుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో దళిత మేధావుల రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరై ఆయన మాట్లాడుతూ దళితులంటే ఆది హిందువులని, దేశ ప్రజలందరికి ఆదర్శం అని అన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందన్నారు. దళిత విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సాయివర్ధన్, రాఘవేందర్, ఎస్సీ మోర్చ నాయకులు సందీప్, సాయినాథ్, కిరణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన
శ్రీ ముప్ప గంగారెడ్డి గారికి
శుభాకాంక్షలు..
సోమవారం జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేస్తున్న రైతులకు, నాయకులకు
స్వాగతం - సుస్వాగతం
బలెందర్ రెడ్డి


ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన
శ్రీ ముప్ప గంగారెడ్డి గారికి
శుభాకాంక్షలు..
స్వాగతం - సుస్వాగతం
ఎల్లోల్ల నరేష్ రెడ్డి
ఎల్లోల్ల రాజశేఖర్ రెడ్డి
ఎల్లోల్ల బ్రదర్స్ & M.R.బిల్డర్స్ మోపాల్


ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక
శుభాకాంక్షలు..
కిరణ్ రావు
సతీష్ రావు
హరీష్ రావు
దినేష్
కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు - న్యాల్‌కల్


ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ
చైర్మన్‌గా నియమితులైన
శ్రీ ముప్ప గంగారెడ్డి గారికి
శుభాకాంక్షలు..
తేది: 07-10-2024 సోమవారం
రోజున ఉదయం 11:30 గంటలకు
జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి
విచ్చేస్తున్న రైతులకు, నాయకులకు
స్వాగతం - సుస్వాగతం
ఒడ్డె రాములు
కాంట్రాక్టర్


ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ
చైర్మన్‌గా నియమితులైన
శ్రీ ముప్ప గంగారెడ్డి గారికి
శుభాకాంక్షలు..
తేది: 07-10-2024 సోమవారం
రోజున ఉదయం 11:30 గంటలకు
జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి
విచ్చేస్తున్న రైతులకు, నాయకులకు
స్వాగతం - సుస్వాగతం
కుంచెపు నాగేష్
13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు


ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ
చైర్మన్‌గా నియమితులైన
శ్రీ ముప్ప గంగారెడ్డి గారికి
శుభాకాంక్షలు..
తేది: 07-10-2024 సోమవారం
రోజున ఉదయం 11:30 గంటలకు
జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి
విచ్చేస్తున్న రైతులకు, నాయకులకు
స్వాగతం - సుస్వాగతం
అభినందనలతో...
పడిగె రాజు
సతీష్ రెడ్డి
ప్రతాప్ సింగ్
గంగాధర్
రామలింగారెడ్డి
శ్రీనివాస్ రెడ్డి
నాగేశ్వర్ రావు
మహాలక్ష్మి ఫామ్‌లాండ్ - మోపాల్


ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న
శ్రీ ముప్ప గంగారెడ్డి గారికి వైస్ చైర్మన్ శ్రీ రాంచందర్ రావు గారికి
సభ్యులు శ్రీ జె. మల్లేష్ గారికి ఇవే మా హార్దిక
శుభాకాంక్షలు..
జె. మల్లేష్
వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్


ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
తేది: 07-10-2024 సోమవారం రోజున
ఉ. 11.46 నిలకు
వ్యవసాయ మార్కెట్ కమిటీ నిజామాబాద్ చైర్మన్‌గా
పదవీ బాధ్యతలు చేపడుతున్న శ్రీ ముప్ప గంగారెడ్డి గారికి
వైస్ చైర్మన్ శ్రీ జంగిటి రాంచందర్ గారికి
మరియు గౌరవ పాలకవర్గ సభ్యులకు
స్వాగతం... సుస్వాగతం...
శ్రీ ముప్ప గంగారెడ్డి గారు
చైర్మన్
వ్యవసాయ మార్కెట్ కమిటీ నిజామాబాద్
శ్రీ జంగిటి రాంచందర్ గారు
వైస్ చైర్మన్
వ్యవసాయ మార్కెట్ కమిటీ నిజామాబాద్
అభినందనలతో...
వ్యవసాయ మార్కెట్ కమిటీ - నిజామాబాద్


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా రాస్తూ
ప్రజావాణి వినిపిస్తూ ప్రజల పక్షాన నిలిచి
వినూత్న రీతిలో సమాచారం అందిస్తున్న
ఆంధ్రజ్యోతి దినపత్రిక 21 వసంతాలు పూర్తి చేసుకుని
22వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా
హార్దిక శుభాకాంక్షలు... వినియోగదారులకు, జిల్లా ప్రజలకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయులకు,
బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు
HAPPY Bathukamma
శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా ప్రజలకు రక్షణ కవచంగా విధులు నిర్వహిస్తూ
నేరాల నియంత్రణకు కృషి చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న
మీ...
డివిజనల్ ఏసీపీ, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది
నిజామబాద్


ఆంధ్రజ్యోతి దినపత్రికకు 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా రాస్తూ
ప్రజావాణి వినిపిస్తూ ప్రజల పక్షాన నిలిచి
వినూత్న రీతిలో సమాచారం అందిస్తున్న
ఆంధ్రజ్యోతి దినపత్రిక 21 వసంతాలు పూర్తి చేసుకుని
22వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా
హార్దిక శుభాకాంక్షలు... వినియోగదారులకు, జిల్లా ప్రజలకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయులకు,
బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు
HAPPY Bathukamma
అభినందనలతో...
నిజామాబాద్ అర్బన్, రూరల్
జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం